


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం 4 జూన్ 2025 5 పేజీలు


## భూభారతి రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. డిచ్పల్లి మండలం సుద్దులం, దర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే మెండోరా మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 32 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ,(మిగతా 2లో)



## ఇసుక క్వారీలపై

# నిఘా పెంచండి

**- అవసరం మేరకు సంబంధిత శాఖ ద్వారా పంపిణీ**

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ నిర్మాణాల సంబంధించి ఎంత మేరకు ఇసుక అవసరమో సంబంధిత శాఖ ద్వారా ఆర్డర్ ద్వారా తీసుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జీల్లాలో జరుగుతున్నా వివిధ ప్రభుత్వ పనులకు సంభందించి ఎంత మేరకు ఇసుక అవసరము ఉందొ దీనిని తెలాంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ద్వారా (మిగతా 2లో)



## సీజనల్ వ్యాధుల నియంత్రణే

# లక్ష్యంగా పనిచేయాలి

**- అదనపు కలెక్టర్ అంకిత్**

**- అధికారులతో సమన్వయ సమావేశం**




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు(మిగతా 2లో)

## నిజాంసాగర్ ప్రాజెక్టులో

# మృతదేహాల వెలికితీత

**సూర్య నిజాంసాగర్**
నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో సోమవారం గల్లంతయిన ముగ్గురు యువకుల మృతదేహాలను





అగ్నిమాపక సిబ్బంది,గజ ఈతగాళ్లు మంగళవారం నీటిలో నుండి వెతికి వెలికి తీసి ఒడ్డుకు చేర్చారు.బాన్సువాడ రూరల్ సీఐ టి. రాజేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ఎల్లారెడ్డి మండలంలోని సోమార్పేట్ గ్రామ శివారులో 10 మంది యువకులు క్రికెట్ ఆడేందుకు వచ్చి క్రికెట్ (మిగతా 2లో)

## రాజంపేట మండల కేంద్రంలో

# విద్యుత్ చౌర్యం

- ప్రజాధనాన్ని దోచుకుంటున్న దౌర్భాగ్య నైజం
- ఒకరికి రెండు మీటర్లు కాపాడుతున్న వ్యవస్థే దోచేస్తున్నదా?
- బోర్లకు స్తంభాల మీద నుంచి డైరెక్ట్ వైర్లు ఎవరి అండ దండ?
- విద్యుత్ చౌర్యం అనేది ఎలాంటి నేరం ?
- ఫిర్యాదుల ప్రభావం శూన్యం అధికారులు దృష్టిపెట్టరా?

**సూర్య రాజంపేట**
రాజంపేట మండల కేంద్రంలోని విద్యుత్ సమస్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా 4వ వార్డు పరిధిలో విద్యుత్ చౌర్యం ఒక సామాన్యమైన ప్రక్రియగా మారిపోగా, దీనికి కారణం అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ అండదండలే అని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా విద్యుత్ శాఖలో నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమ విద్యుత్ వినియోగం కలుసుకున్న స్థాయికి చేరుకుంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్న లక్ష్యంతో విద్యుత్ రంగాన్ని డిజిటలైజ్ చేస్తుంటే, మరో వైపు క్రింద స్థాయిలో సిబ్బంది బాధ్యతారాహిత్యంతో వ్యవస్థే తలకిందులవుతోంది. విద్యుత్ చౌర్యానికి పాల్పడే వారు ఎవరూ దాగకుండా (మిగతా 2లో)



# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని, నిలువ నీరు ఉన్న చోట, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పీ.హెచ్.సీ ల నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల నమోదు వివరాలను తెప్పించుకుని, ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణ మందులను గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ బడులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున అప్రమత్తతో కూడిన చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అన్ని నివాస గృహాలు, సంస్థలలో వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించేలా చూడాలని, నిలువ నీటిని ఖాళీ చేయించి, దోమలు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నివాస గృహాలు, పరిసరాలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా రోజువారీగా శుభ్రం చేయించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ కోసం ప్రజలు రాపిడ్ టెస్టులు చేయించుకునేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ 9390653962 ను సంప్రదించవచ్చని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఒకరికి జైల్ శిక్ష

**సూర్య మాక్లూర్**

మండలంలోని మాణిక్ భండర్ గ్రామానికి చెందిన చెందిన వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబ డిగా నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీమతి నూర్జహాన్ బేగం జైల్ శిక్ష విధించినట్లు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.రెండు రోజులు శిక్ష విధించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**LOST**

I have lost my trolley bag containing my 10thMarksheet and certificate near New Bus Stand Kamareddy.
If found, please intimate:
Wg Cdr B Raghunandan
Flat no.304
Tirumala Apartments
Behind New Bus Stand
Kamareddy

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## రాజంపేట మండల కేంద్రంలో విద్యుత్ చౌర్యం...


**(మొదటి పేజి తరువాయి)**

బహిరంగంగానే విద్యుత్తును వినియోగిస్తున్నారు. అధికారుల హస్తక్షేపం లేకుండా ఈ అక్రమం సాగుతుండటం ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. విద్యుత్ చౌర్యం అనేది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు. ఇది ప్రజాధనానికి చేసిన దోపిడీగా పరిగణించాలి. విద్యుత్ చౌర్యం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుంది. ఈ నష్టాన్ని నిస్పృహంగా నివ్వజాలే సామాన్య ప్రజల మీదే భారం పడుతుంది. విద్యుత్ చార్జీలు పెరుగుతాయంటే కారణాల్లో ఇదీ ఒకటి.రాజంపేటలో మరొక ఆసక్తికర విషయం ఏమిటంటే, కొంతమంది వ్యక్తుల పేరుపై రెండు మీటర్లు ఉండడమే కాకుండా, వాటిలో ఒకటి పూర్తిగా వినియోగంలో ఉండి కూడా జీరో బిల్లు వస్తోంది. ఇది అధికారుల మానవీయ తప్పిదమా? లేక ప్రణాళికాత్మకంగా జరుగుతున్న అక్రమ వ్యవహారమా? అని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. విద్యుత్ శాఖ అధికారులు దీనిపై స్పందించకపోవడం వల్లనే ఈ చౌర్యం పెరిగిపోతోంది.చాలా చోట్ల బోర్లకు అవసరమైన విద్యుత్తును అధికారికంగా కనెక్షన్ తీసుకోకుండా, డైరెక్ట్‌గా స్తంభాల మీద నుంచి వైర్లు వేసి విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఇది కేవలం విద్యుత్ దోపిడీ మాత్రమే కాదు, ప్రాణహానికీ గురిచేసే ప్రమాదకర చర్య. అయినా విద్యుత్ శాఖ అధికారుల స్పందన శూన్యం. ఇదే వారికి తెలియక పోతే నిర్లక్ష్యం, తెలిసినా చర్యలు తీసుకోకపోతే అవినీతి.ఇప్పటికే స్థానికంగా విద్యుత్ చౌర్యంపై కొంతమంది సామాజిక కార్యకర్తలు, బాధితులు అధికారులను సంప్రదించినప్పటికీ, ఫలితం లేకుండా పోయింది. అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన ఆంప్లిఫైర్లను తొలగించేందుకు అధికారులు ముందుకురావడం లేదు. కొంతమంది అధికారులపై మామూళ్ల ఆరోపణలు వస్తున్నాయి.. ఇకనైనా చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది చూడాలి మరి ఈ వార్త కైనా స్పందిస్తారా స్పందించరా విద్యుత్ అధికారులు అంటున్న జనం..

## ఎంపీడీవో హామీతో దీక్ష విరమణ..

**సూర్య- నవీపేట్:**

అర్హులని కాదని అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, ఇండ్లు లేని నిరుపేదలైనప్పటికీ మాకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని నిరసన వ్యక్తం చేస్తూ గత మూడు రోజులుగా దర్యాపూర్ కు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. స్థానిక ఎంపీడీవో నాగనాథ్ మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడి వారి సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. ఆయనతోపాటు కారోబార్ రమేష్, నవీన్ రాజ్, పిల్లి శ్రీకాంత్, ఒడ్డే రవి తదితరులు ఉన్నారు.



## నిజాంసాగర్ ప్రాజెక్టులో మృతదేహాల వెలికితీత

**(మొదటి పేజి తరువాయి)**

ఆడారన్నారు.క్రికెట్ ఆడిన అనంతరం సాయంత్రం 10 మంది యువకులు మహమ్మద్ నగర్ మండలంలోని హసన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పిప్పి ర్యాగడి తాండా సమీపంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో స్నానానికి వెళ్లారన్నారు. ప్రమాదవశాత్తు ముగ్గురు యువకులు సోమరి పెట్ గ్రామానికి చెందిన బెస్త హర్ష వర్ధన్(17), తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన నవీన్ (25 ), ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన మధుకర్ గౌడ్(18)లు సోమవారం నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు అన్నారు.మృతుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇప్పటినుండి ప్రజలు ఎవరు కూడా ప్రాజెక్టు నీటి వైపు వెళ్ళ వద్దన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయనతోపాటు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఉన్నారు. మృతదేహాల వద్ద మృతుల కుటుంబీకుల రోధనలు మిన్నంటాయి.మృతుల గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



## పారిశుద్ధంపై కార్యదర్శులు స్పెషల్ ఫోకస్ పెట్టాలి

**- ఎంపీడీవో నరేష్ లింగంపేట్**

**సూర్య,లింగంపేట్**

రానున్న వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పారిశుద్ధంపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ఎంపీడీవో నరేష్ కార్యదర్శులకు ఆదేశించారు. మంగళవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ఇండ్లు మంజరైన లబ్ధిదారులకు మార్కౌట్ ఇచ్చి ఇండ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో బ్లీజింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్, అందుబాటులో ఉంచుకొని ఫాజింగ్ యంత్రాన్ని ఉపయోగించి పారిశుద్ధంపై దృష్టి పెట్టాలన్నారు. వనమహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సరీలో మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి,హౌసింగ్ ఏఈ వంశి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజి తరువాయి)**

పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహశీల్దార్లు సతీష్ రెడ్డి, శాంత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఇసుక క్వారీలపై నిఘా పెంచండి

**(మొదటి పేజి తరువాయి)**

ఇసుక బల్క్ బుకింగ్ చేసుకొనుటకు జిల్లాలో ఇసుక సరఫరా అవసరము గురుంచి వివిధ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లతో ప్రత్యేక సమావేశము నిర్వహించడం జరిగింది. అదేవిధంగా స్థానిక అవసరాల నిమిత్తము 1,2, మరియు 3 ఆర్డర్ స్ట్రీమ్ లలో తీసే ఇసుకపై నిఘాను పటిష్టము చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ విభాగాలు తమకు కావలసిన ఇసుకను తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ యొక్క ఆన్లైన్ పోర్టల్ %ఝఅన్.వశ్రీఝఅస్త్రుఝఊ .స్త్రశీజ .ఱఅ% ద్వారా మాత్రమే ఇసుకను బుక్ చేసుకోవలసిందిగా సూచించారు.
ఈ సమావేశానికి, జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ , శ్రీ విక్టర్ గారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ), పి. నాగేష్ ,(సహాయ సంచాలకులు,, గనులు మరియు భూ గర్భ శాఖ ), శ్రీ విఠలేశ్వర్ (ప్రాజెక్ట్ ఆఫీసర్ , %ు+వీణజ% ), శ్రీ రవి శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ %�); బి , ఎం. శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇరిగేషన్ అధికారి , శ్రీ డ్. రమేష్ మిషన్ భగీరథ ఈ ఈ , మరియు ఇతర ఇంజనీరింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

## విత్తనాల పంపిణీ

**సూర్య మాక్లూర్**

మండల కేంద్రంలో గల రైతు వేదికలో రుద్రూర్ రీసెర్చ్ స్టేషన్ నుండి అందించబడిన క్వాలిటీ సీడ్స్ ఎవ్రీ విలేజ్ అనే ప్రోగ్రామ్ కింద ప్రతి రెవెన్యూ గ్రామాలలో రెండు వరి మినీ కిట్లను,ఒక పెసర మినీ కిట్టును ఆసక్తి గల రైతులకు అందించడం జరిగింది.అట్టి రైతుల పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలించి తగిన సూచనలు,సలహాలు అందించడం జరుగుతుందని రుద్రూర్ రీసెర్చ్ శాస్త్రవేత్త చంద్రకళ అన్నారు.ఒక్కో మినీ కిట్టుకు 50 రూపాయలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మండల వ్యవసాయ అధికారిని పద్మ,రవి ప్రకాష్,ఏఈవోలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను విస్మరిస్తారా

**- కన్వీనర్ ఉడుత గంగాధర్ గుప్తా**

**సూర్య- బాన్సువాడ రూరల్**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాటాలుచేసి జైలు పాలై జీవితాలు త్యాగం చేసిన ఉద్యమకారులను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా విస్మరించారని ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్తాఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తెలంగాణ అవతరణ వేడుకలలో ఉద్యమకారులను ఆహ్వానించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమకారులను పట్టించుకోకపోవడంపై వారు నిరాశకు లోన య్యారన్నారు. ఉద్యమకారులకు జూన్ 02 అటు రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ రాష్ట్ర అధికారులు కానీ చీకటి రోజుగా మిగిలించారన్నారు.తొలి దశ, మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి గుర్తింపు లేకపోవడం అన్యాయ ం అన్నారు. తొలిదశలో 369, మలి దశలో సుమారుగా 1200 పై చిలుకు ఆత్మ బలిధానాలు చేసుకున్నారు కాబట్టి ప్రతేక రాష్టం ఏర్పాటు జరిగిందనే విషయం మర్చిపోవటం బాధాకరమ న్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న మొదటి సంవత్సరం హంగు ఆర్భాటాలతో ఉద్యమకారులను ఆహ్వానించి, రెండవ సంవత్సరం ఉద్యమకా రులను ఆహ్వానించకుండా అవమానించడము పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టో లో



ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మర్చిపో వడం అధికారులు ఉద్యమ కారులను విస్మరించడం జరిగిందన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం నకు కలిసి ఉద్యమ కారులకు తగిన న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారుల నువిస్మరించినందు వల్లనే ప్రభుత్వం కూలిపోయింది అన్నారు. రాష్ట్ర సాధనకొరకు ఉద్యమాలు చేసిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మూల విత్తనాలతో అధిక దిగుబడులు

**సూర్య మోర్తాడ్**

వ్యవసాయశాఖ అధికారుల సూచనలను పాటిస్తూ వారు అందజేస్తున్న మూల విత్తనాలను పంటలుగా సాగు చేస్తే, అధిక దిగుబడులు సాధించవచ్చని, వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. దీనికి సంబంధించి గ్రామాలలో రైతులను ఎంపిక చేసి, వారికి మూల విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. ఖరీఫ్, సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంట పొలాల పనులలో బిజీగా మారిపోయారు. మొక్కజొన్న, పసుపు, తదితర పంటల సాగును ఇప్పటికే ప్రారంభించారు. ఈసారి వర్షాలు ముందస్తుగానే రావడంతో, పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డ విషయం తెల్సిందే. ఇలాంటి సమయంలోనే వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వెన్నంటే ఉండి, తగు మార్గదర్శకాలను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ సంవత్సరం గ్రామాలలో రైతులను ఎంపిక చేసి, వారికి మూల విత్తనాలను అందజేస్తున్నారు.



పరోక్షంగా చెప్పాలంటే రాబోయే రబీ సీజన్ కు విత్తనాలను సిద్ధం చేస్తున్నారని చెప్పవచ్చు. మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ తన సిబ్బందితోపాటుగా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి మండలంలోని పలు గ్రామాలలో మూల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని ఒక్కో గ్రామంలో ముగ్గురేసి చొప్పున రైతులను ఎంపిక చేసి వారికి వరి (RDR 1200), పెసర (MGG 347), రకం మూల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ విత్తనాలను సంబంధిత రైతులు అధికారుల సూచనలను పాటిస్తూ సాగు చేయాలని, తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఈ రైతుల ద్వారా పండించబడిన వరి, పెసర, పంటల ఉత్పత్తులను విత్తనాలుగా మార్చి రానున్న రబీ సీజన్లో తోటి రైతులకు పంపిణీ చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి హరీష్ తెలిపారు. వరి, పెసర, పంటలు అధిక విస్తీర్ణంలో సాగు చేయడంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖుషి వికాస కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్త జయ ప్రకాష్, మండల వ్యవసాయ శాఖ అధికారులు శ్రీలత, రంజిత్, మహేష్, లక్పతిలతో పాటు రైతులు మహిపాల్, సంతోష్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

### యోగదినోత్సవం సందర్భంగా

## కామారెడ్డిలో ‘యోగ వాక్’

**- ప్రతిరోజు జీవనశైలిలో యోగాను భాగం చేసుకోవాలి ఆర్డీవో వీణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో మంగళవారం “యోగ వాక్” నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో,



పతంజలి యోగ సంస్థ సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ వీణ జెండా ఊపి యోగా వాక్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - “యోగ ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది. ప్రతిరోజూ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో ఆంతర్యం ఉంది, అందులో యోగకు ముఖ్యమైన స్థానం ఉంది” అని తెలిపారు.ఈ యోగ వాక్‌లో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. నీలిమా, డా. విజయ, డా. విజయలక్ష్మి, డా. చైతన్య, డా. నహీద, ఇతర వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్ బైగు, యోగా శిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు మరియు ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల్లో యోగ జాగ్రత్తలు, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ బడులలో చేర్పించేందుకు కృషి చేయాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన ఏర్పాటు చేసిన “ ప్రభుత్వ బడులలో పిల్లలను , చేర్పించండి ,సంస్కారం తో పాటు నాణ్యమైన విద్య ను పొందండి “ అంటూ బడిబాట పోస్టర్ ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన ఏర్పాటు చేసి జిల్లా విద్యా శాఖ అధికారి రాజు చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని బడి ఈడు గల పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో చేర్చి మీ పిల్లలకు నాణ్యమైన విద్య తో పాటు సంస్కారం, మరియు వారిలో నైతిక విలువలు పెంపొందించాలని విద్యార్థుల తల్లి, తండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న తపస్ జిల్లా శాఖను అభినందించారు . ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి, రాష్ట్ర బాధ్యులు రామచంద్రం, జిల్లా బాధ్యులు లక్ష్మీపతి, ఆంజనేయులు ,రాజశేఖర్, సత్య నారాయణ. పవన్ కుమార్,దత్తాచారి. సంతోష్, తో పాటు ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ దేవునిపల్లిలో రెవెన్యూ సదస్సు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని లక్ష్మీదేవునిపల్లిలో మంగళవారం భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ సమస్యలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలయ్య, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

**- తాసిల్దార్**

**సూర్య రాజంపేట**



భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రాజంపేట మండలంలో తొలిరోజు గ్రామంలో రెవిన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ జానకి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతిని వ్యవసాయదారులు రెవెన్యూ సదస్సులో పాల్గొని, సమస్యల పరిష్కారం కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు.. రైతు పుట్ట గణేశ్ తన బాధను వ్యక్తం చేశారు. 70 ఏళ్లుగా తమ తాతలను నుంచి భూమి సాగు చేస్తున్నా ఇప్పటికీ పట్టా రాలేదని వాపోయారు. తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ ఎన్నో సార్లు తిరిగినా న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా తన భూమికి హక్కు లభిస్తుందో లేదో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లు ప్రియాంక.దుర్గ ప్రసాద్. సిబ్బంది పాల్గొన్నారు.

## గోవుల వద మరియు అక్రమ రవాణాని అడ్డుకోవాలి

**- భాజపా నాయకులు**

**సూర్య.బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు స్థానిక ఎస్సై రాజశేఖర్ కు భాజాపా నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. రాబోవు బక్రీద్ పండగ సందర్భంగా గోవుల వద మరియు అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలని, హిందువులు ఎంతగానో ఆరాధించే గోవులను వద చేయడం అపచారమని,ఈ ప్రాంతం మహారాష్ట్ర సరిహద్దును ఆనుకొని ఉండడంవల్ల ఈ ప్రాంతం గుండా అక్రమ రవాణా చేసే అవకాశం ఉందని పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి అక్రమ రవాణా జరగకుండా చూడాలని వారు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయికిరణ్, మండల ఉపాధ్యక్షుడు హనుమాండ్లు, నాయకులు వినేష్, బీరుగొండ, బసవరాజ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంలో మాట్లాడుతున్న కాజా అయ్యుబ్ హుస్సేన్

**- పట్టా భూమి కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపణ**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రానికి చెందిన కుర్షిదా బేగం యొక్క సర్వేనెంబర్ 535 పట్టా భూమిలో తమ 16 ఎకరాల పట్టా భూమిని గ్రామానికి చెందిన ఓ బి ఆర్ ఎస్ నాయకుడు కబ్జాకు పాల్పడుతున్నారని కుమారుడు అయ్యుబ్ హుస్సేన్ ఆరోపించారు. తెలిపారు. రాజంపేట మండలంలో మంగళవారం భూభారత్ రెవెన్యూ సదస్సులో ఈ విషయంపై సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ధరణిలో తమ పేర్లు లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. తమ దగ్గర ఉన్న పాత పహానిలు ఇతర ధ్రువపత్రాలు అందజేసి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుందామని తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కాజా అయ్యుబ్ హుస్సేన్ కోరారు. ఆయన వెంట బెస్ట్ చంద్రం, అమూదాల దాల సురేష్ లు ఉన్నారు.

## అవధూత నిర్మాణానంద ఆశ్రమానికి ఆగంతుకల నిప్పు

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం, సిర్పూర్ గ్రామ శివారు లోని గల 62సర్వే నెంబర్లో అవధూత నిర్మాణానంద స్వామి ఏర్పాటు చేసుకున్న నిర్మాణానంద ఆశ్రమానికి గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పు పెట్టి తగలబెట్టారు.ఈ సంఘటన పట్ల అవధూత నిర్మాణానంద స్వామి భక్త జనం ఆందోళనకు గురి అవుతున్నారు.సంబంధిత భూమిని కబ్జా కోసమే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవలనదిగా మోపాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



# బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యాలకతీతంగా జరుపు కోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. - సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్యకామారెడ్డి జిల్లాప్రతినిధి**



బక్రీద్ పండుగను శాంతియుతంగా,మత సామరస్యం తో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ , పశు సంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది. బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆర్డీవో వీణ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురువిద్యార్థులు నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయి మరణించిన మృతుల కుటుంబాలను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మంగళవారం వారి వారి స్వగ్రామాలకు వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చిన్న వయసులోనే మరణించడం చాల బాధాకరం అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకులను కోల్పోయిన తల్లితండ్రుల బాధ వర్ణనాతీతం అన్నారు. వారికి భగవంతుడు ఆ బాధను తట్టుకునే శక్తి ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ విషయం తెలియగానే తాను తీవ్ర మనస్థాపానికి గురి అయినట్టు ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ కు సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమసాయిబాబా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్, నునుగొండ శ్రీనివాస్, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్, మాజీ జడ్పిటిసి సామేల్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట రామిరెడ్డి, డైరెక్టర్ నాగం గోపికృష్ణ, కుడుముల సత్యనారాయణ, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ ఐ నాయకులు నాగం శ్రీనివాస్, సాయిబాబా ఆశ మొల్ల, గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను సన్మానించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండల నూతన ఎమ్మార్వో గా పదవి బాధ్యతలు చేపట్టిన సునీతను మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తనకు అందరి సహకారం అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, నాయకులు దుంపల మోహన్ రెడ్డి, నర్మాల రామచంద్రం, కల్లూరి రామచంద్రం తదితరులు ఉన్నారు

## నాణ్యమైన విత్తనాలతో దిగుబడి పెంచుకోవచ్చు

**ఏఎంసి వైస్ చైర్మన్ రాంచందర్**

**సూర్య- నవీపేట్:**



నాణ్యమైన విత్తనంతో వ్యవసాయం లో లాభాలు గడించవచ్చని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రామ చందర్ అన్నారు. మండలం లో గల జన్నేపల్లి రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆర్డిఆర్- 1200 సన్న రకం వరి, ఎంజిజి- 347 రకం పెసర బ్యాగులను మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం నినాదంతో ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. విత్తన ఉత్పత్తిపై ఎంపిక చేసిన రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్త లు, వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తారని తద్వారా రానున్న రెండు, మూడేళ్లలో ప్రతి గ్రామం విత్తనం స్వయం సమృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ పరిశోధన స్థానం నుండి టీచింగ్ అసోసియేట్ దుర్గారాణి, విస్తీర్ణ వ్యవసాయ అధికారులు వినోద్, వసంత్, రాజాహాస, అపూర్వ, సుప్రియ తోపాటు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మకు ఎడ్లబండ్ల ప్రదర్శన

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మంగళ వారం ఎల్లమ్మకు గ్రామస్తులు ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన ర్వహించారు. గ్రామస్థులు, కుల సంఘాలు ఎడ్ల బండ్లను మామిడి తోరణాలు, నూతన వస్త్రాలతో అందంగా అలంకరించి గ్రామం లోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా బాజ భజంత్రీలతో పోతరాజుల విన్యాసాలతో ఊరు చివరన ఉన్న అమ్మవారికి ఐదు చుట్లు ఎడ్లబండ్ల ప్రదర్శన చేశారు. వర్షాలు సమృద్ధిగా కుర్షి పాడి పంటలతో గ్రామాన్ని సల్లంగా చూడాలని అమ్మను వేడుకున్నారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**- తహసీల్దార్ కృష్ణ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**




గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని మోర్తాడ్ తహసీల్దార్ కృష్ణ అన్నారు. మండలంలోని వడ్యాట్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు భూభారతి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు తమ భూముల సమస్యలను పరిష్కరించు కోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సులలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో అంశాల వారీగా రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అన్ని విభా గాలను కలుపుకుని 52 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రోజువారీగా ఫిర్యాదులను ఆన్లైన్లో పొందుపరుస్తామని ఎప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రైతులకు అధికారులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శారదా, నగేష్, రంజిత్, లింగం, కంప్యూటర్ ఆపరేషన్ ముక్రమ్, గ్రామ స్తులు పెండెం శ్రీనివాస్, నందం గౌడ్, ముత్యాల శ్రీనివాస్, బిజీ గంగాధర్, రాజా గంగారాం, మహేష్, గంగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపులో రెవెన్యూ సదస్సు నిర్వహించిన తహసిల్దార్

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో మంగళవారం రోజు రెవెన్యూ సదస్సును తహసిల్దార్ ఎస్ మల్లయ్య తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో రైతులు తమ భూములకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈసదస్సులో మొత్తం 78మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రాకేష్, ఆర్.ఐ సదానంద్,కిరణ్, రాజు సర్వేవర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**- ఎంపీడీవో నరేష్**

**సూర్యలింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఆయన మంగళ వారం లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలకు పనులు ఆగిపోకుండా ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోని బిల్లులు పొందాలన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి యాసుబ్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టం

**సూర్య- నవీపేట్**



మండలంలో గల అనంతగిరి, యంచ గ్రామాలలో మంగళ వారం భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సు నిర్వహించారు. యంచ గ్రామంలో తహసిల్దార్ వెంకటరమణ, అనంతగిరి గ్రామంలో డిప్యూటీ తాహసిల్దార్ రంజిత్ కుమార్ భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి రైతుల నుండి సమస్యల ఆర్జీలను స్వీకరించారు. తాహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తీసు కొచ్చిన భూభారతి చట్టం రెవెన్యూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తుం దని తెలిపారు. భూ సమస్యలు లేని తెలంగాణ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది కాబట్టి ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా వచ్చే దరఖాస్తులను క్రమబద్ధంగా స్వీకరించి, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి విచారణ చేసి పరిష్కరిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పిఎసిఎస్ డైరెక్టర్లు సిందే ధర్మాజీ, బేగరి సాయిలు, విజయ్ కుమార్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిగ్రీలో మరో కొత్త కోర్సు మంజూరు

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల టస్వయం ప్రతిపత్తి),కామారెడ్డిలో ఈ విద్యా సంవత్సరం నుండి B.Sc( హెల్త్ కేర్ మేనేజ్మెంట్) (ఏఈడిపి) ప్రవేశపెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిగ్రీలో B. A, B. Sc లైఫ్ సైన్స్,B.Sc ఫిజికల్ సైన్స్, B. Sc (హానర్స్ ) కంప్యూటర్ సైన్స్, B. Com కంప్యూటర్ అప్లికేషన్స్, BBA, కోర్సులు నిర్వహిస్తుండగా ఈ విద్యా సంవత్సరం నుండి B. Sc (హెల్త్ కేర్ మేనేజ్మెంట్ ) (ఏ ఈడిపి) అందుబాటులో రానున్నట్లు ఈ కోర్సులో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ లో ఈ కోర్సును ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో యూజీ, పీజీ కోర్సులను నిర్వహిస్తూ బోధనలో సాంకేతికత,డిజిటల్ క్లాసులు కలిగి 60 వసంతాలకు పైగా విద్యాసేవనిందిస్తున్న విశిష్ట కళాశాల ప్రభుత్వ



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలని, డిగ్రీలో దోస్త్ రెండో విడత ఈ నెల 8వ తారీకు వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో ప్రవేశం పొంది ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కామారెడ్డి పట్టణ మరియుపరిసర ప్రాంత ప్రజలను కోరారు.

## నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు చేపట్టాలి

### - సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య,బీర్కూర్.**



నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు చేపట్టాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు .బీర్కూర్ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో మంగళవారం రోజు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఆదేశాను ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం తక్కువ ధరకే సిమెంటు ఇసుక అందిస్తుందని తెలిపారు. ఇల్లు మంజూరైన వారు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఆమె వెంట స్థానిక మండల పరిషత్ అధికారి మహబూబ్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రఘు, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్, యామ రాములు,అంజయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య రెంజల్ :**



మండలంలోని సాటపూర్ గ్రామంలో నేటి నుండి శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ లచ్చావర్ నితిన్ తెలిపారు. బుధవారం తేదీ 4 నుండి శుక్రవారం తేదీ 6 శుక్రవారం వరకు పూజ, యజ్ఞ హెూమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం రోజున దేవత యంత్ర ప్రతిష్టాపన సీతారామచంద్రస్వామి, అభయాంజనేయ స్వామి విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జగద్గురు విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పీఠాధిపతులు స్వాములు ప్రముఖులు ముఖ్య అతిధులుగా పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమ ఉత్సవానికి మండలంలోని భక్తులు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దేవుని యొక్క కృపకు పాత్రులు కావాలని కోరారు. మహ అన్నప్రసాద కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు వేగవంతం చేయాలని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుని ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, విడుదలవారీగా 5 లక్షల రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయబడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య, మాజీ సర్పంచ్ కోక స్వామి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా ఎంతో ముఖ్యం

### - ఆయుష్ వైద్యుడు వెంకటేశ్వర్లు


**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతిరోజు యోగా చేయడం ఎంతో ముఖ్యమని మండల ఆయుష్ వైద్యుడు వెంకటేశ్వర్లు వివరించారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగా కార్యక్రమాలలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. మొదట జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగ వాక్ లో ఆర్డిఓ వీణతో కలిసి ర్యాలీలో పాల్గొని స్థానికులకు యోగపై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఆశా కార్యకర్తలకు యోగాసనాలపై శిక్షకులచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆయుశాఖ ఆదేశాల మేరకు యోగపై విస్తృత ప్రచారాన్ని కల్పిస్తున్నట్లు, యోగ చేయడం వల్ల దీర్ఘ కాలిక వ్యాధులు దూరమవుతాయని, ఈ విషయాన్ని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్పెక్టర్ లు ప్రశాంత్, సంధ్య, సిబ్బంది మహమ్మద్ బేగ్, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## నాణ్యమైన విత్తనాలతో రైతులకు అధిక దిగుబడి

**సూర్య- బిక్కనూర్**



నాణ్యమైన విత్తనాలతో రైతులకు అధిక దిగుబడి లభిస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని బాబు జగ్జీవన్ రావ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ బాబు చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నాణ్యమైన విత్తనం- రైతన్న నేస్తం అనే కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను సాగు చేస్తే పదిహేను శాతం అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేంద్ర, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్ గౌడ్, లిఖిత్, మౌనిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

**సూర్య రెంజల్**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభం అయ్యాయని మండల తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని సాటపూర్ రైతు వేదికలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం చేసి రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండలంలో షెడ్యూల్ వారిగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తామని అన్నారు. రైతులకు భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, అసిస్టెంట్ గౌతమ్, సర్వేర్లు, నాయకులు మోబిన్ ఖాన్, జావిదోద్దీన్, గణేష్, రాంచందర్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ కు ప్రత్యేక పూజలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కన్నా పూర్ తండాలో మంగళవారం సేవాలాల్, జగదాంబ మాత మందిరంలో తాండవాసులు ప్రత్యేక పూజలు చేశారు. సేవాలాల్ మందిరం నిర్మించి ఐదు సంవత్సరాల అవుతున్నందున ఐదోవ వార్షికోత్సవం పురస్కరించుకొని తండాలో సేవాలాల్,జగదాంబ మాతకు నైవేద్యం పెట్టి మొక్కుకున్నారు. యాడీలు బంజర నృత్యాలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తాండ పెద్దలు దేవసోత్ భరత్, మోతిరాం,చంద్య నాయక్,తా,పీర్య,గోవింద్, డి.రమేష్,రవి,ప్రకాష్ కిషన్, బన్సీ, శివలాల్, మహిళలు పాల్గొన్నారు.

## పీఎంపీ కుమారుడు ఐఐటికి ఎంపిక

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రానికి చెందిన పీఎంపి గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి కుమారుడు ఐఐటి సీటు సాధించారు. మండల కేంద్రం లో ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్న వైద్యులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి,గంగామని దంపతుల రెండవ పుత్రుడు మామిళ్ల నికిత్ రెడ్డి ఐఐటి కి ఎంపికయ్యాడు. దీనితో గ్రామాల్లో ఆయన సహచరులు,మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్ పల్లి గ్రామా నికి చెందిన వారు గత 30 సంవత్సరాల క్రితం మాక్లూర్ గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు.మామిళ్ళ నితిత్ రెడ్డి జాతీయ స్థాయిలో 5683,జనరల్ ఈడ బ్ల్యూఎస్ కోటలో 613 ర్యాంక్ సాధించారు.మంచి పేరున్న కళాశాలలో సీటు వస్తుందని ఆశిస్తున్నారు.

## నాగవల్లి ఎక్స్ప్రెస్‌లో భారీగా ఎండు గంజాయి స్వాధీనం

**కామారెడ్డి క్రైమ్**



రైలులో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం. మంగళవారం సంబల్‌పూర్ నుంచి నాందేడ్‌కు వెళ్తున్న నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో ఎండు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. అనుమానా స్పదంగా ఉన్న బ్యాగు తెరిచి చూడగా 12 కిలోల ఎండు గంజాయి ఉన్నట్టు గుర్తించారు. అనంతరం గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తే ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్, రైల్వే ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై రవీంద్ర బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి లో బాధిత కుటుంబాలను

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



క్రికెట్ ఆడి అనంతరం సరదాగా ఈత కోసం వెళ్ళిన యువకులు. శవాలు గా మారారు. వారి కన్న తల్లిదండ్రులకు కన్నీటి శోకం, కడుపు కోతను మిగిల్చారు. నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో సోమవారం ముగ్గురు యువకులు గల్లంతైన విషయం తెలిసిందే. మంగళ వారం ఉదయం నుండి మృత దేహాలు బయటపడున్నాయి మధుకర్ గౌడ్(18), తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన ఐతే నవీన్(21), సోమార్పేట్ గ్రామానికి చెందిన బేస్త హర్షవర్ధన్ (17) ల ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాలసన యకుల తో.ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు ,శోక సంద్రంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఆయన వెంట బారాస మండల, పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ గుప్తా, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, భారత నాయకులు అరవింద్ గౌడ్ తదితరులు ఉన్నారు